


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు 07




### విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా

## సౌకర్యాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాల (బాలికలు) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, సరైన వెలుతురు, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక అధికారి సరితతో కలిసి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి నిత్యవసర సామాగ్రి నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### నూతన సర్వేయర్లకు ధ్రువపత్రాలను,, లైసెన్స్ లను

## అందచేసిన కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

భూ భారతిలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో, రెండవ విడతలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 65 మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్‌తో కలిసి కలెక్టర్ ధ్రువపత్రాలను, లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, భూ రికార్డుల ప్రక్షాళనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందని వివరించారు. రెండవ విడతలో కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 65 మంది అభ్యర్థులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వహించాలని కోరారు. క్షేత్రస్థాయిలో భూముల కొలతలు, రికార్డుల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు . అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారంలో సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎంపికైన వారు వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే విభాగం అధికారులు, సిబ్బంది, శిక్షణ పొందిన సర్వేయర్లు పాల్గొన్నారు.

### సర్పంచ్ లు బాధ్యతాయుతంగా

## విధులు నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**



గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచుల విధులు, అధికారాలపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. (మిగితా..2లో)

---



### ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యవంతమైన

## సమాజం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### - శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖిలకు ధృవీకరణ పత్రాల పంపిణీ

**నిర్మల్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ -ఎన్ఎంఎఫ్ ) కింద ఎంపిక చేసిన ఐకేపీ మహిళలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రసాయనాలతో కూడిన సాగు కంటే, శాశ్వత ప్రాతిపదికన సేంద్రియ పద్ధతులు పాటించడం



వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ఆర్గానిక్ పంటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాయని చెప్పారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేసేందుకు 15 క్లస్టర్లను ఎంపిక చేశామని, ప్రతి క్లస్టర్ నుండి ఇద్దరు ఐకేపీ మహిళలను 'కృషి సఖి'లుగా ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. శిక్షణ పొందిన మహిళలు గ్రామాల్లోని రైతులకు సేంద్రియ సాగు విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. అలాగే, జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు వీలుగా ఒక ప్రత్యేక షాపును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 'కృషి సఖి' మహిళలకు కలెక్టర్ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అరణ్య సంస్థ ప్రతినిధులు పద్మ, నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, అధికారులు, సిబ్బంది, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

### విధులలో నిర్లక్ష్యం

# వహించవద్దు

### - సిబ్బందికి విశ్రాంతి గది,బైక్ షెడ్ ప్రారంభం- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**





స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో సాయుధ సిబ్బందికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని మరియు వాహనాల రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన షెడ్డును జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని, బాధ్యతాయుతమైన ప్రవర్తన ప్రతి సిబ్బందికి తప్పనిసరి కావాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోదని, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారు మరింత ఉత్సాహంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించగలరని తెలిపారు. విశ్రాంతి గది ఏర్పాటు చేయడం వల్ల సిబ్బంది విధుల మధ్యలో విశ్రాంతి తీసుకునే సౌకర్యం లభిస్తుందని, వాహనాల రక్షణ కోసం షెడ్ నిర్మాణం భద్రతపరంగా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి. వెంకటి, టి. మురళి, ఎన్. చంద్రశేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మరియు ఇతర సాయుధ సిబ్బంది పాల్గొన్నారు.

### స్టైల్ యూనియన్ బట్టల షోరూంని ప్రారంభించిన

## కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టైల్ యూనియన్ బట్టల షోరూం ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈరోజు



ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన నిర్వహించి షోరూం ను సందర్శించారు. నిర్వహణదారులతో మాట్లాడుతూ వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా సంస్థ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ.లు,డి.ఈ.ఈ.,ఎ.ఈ.ఈ.లతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. డిఎంఎఫ్‌టి క్రింద చేపట్టిన మూత్రశాలలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తయిన వాటికి సంబంధించిన బిల్లులను సమర్పించాలని, ప్రధానమంత్రి జన్ మన్ క్రింద చేపట్టిన 5 అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలతో పంట నష్టం : ప్రాథమిక అంచనాలు రూపొందించాలి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరిగిన ప్రాథమిక అంచనాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా సుమారు 5,000 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. ముఖ్యంగా మక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతిన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రతి పంట పొలాన్ని వ్యక్తిగతంగా సందర్శించి, జరిగిన నష్టంపై సమగ్ర నివేదికను యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని ఆమె సూచించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతుల వివరాలను త్వరితగతిన నమోదు చేసి, ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



### సర్పంచ్ లు బాధ్యతాయుతంగా

# విధులు నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుధ్య



నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలని, ప్రతిరోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. గ్రామాలకు మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అందిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనుల అమలులో ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉన్నట్లయితే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ లకు సైతం విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరవుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రం పరిధిలోని పిల్లలు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలలో ఇంటి పనులు ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని, గ్రామాలకు మంజూరయ్యే నిధులను నిబంధనలకు లోబడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



### న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ప్రవేశ పెట్టాలి

**ఉట్నూర్ , సూర్య మేజర్ న్యూస్ :**

నిరంతరం న్యాయవాద వృత్తిలో నిరంతరం న్యాయం కోసం పాటుపడుతున్న న్యాయవాదుల రక్షణ కోసం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ప్రవేశ పెట్టాలని ఉట్నూర్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఉట్నూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులు బహిస్కరించి నల్ల



బ్యాడ్జిలు ధరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై వివిధ రూపాల్లో జరుగుతున్న దాడులను హత్యలను తీవ్రంగా ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాపురెడ్డి జనరల్ సెక్రటరీ జైవంత్ రావు కోశాధికారి శ్రీనివాస్ న్యాయవాదులు జమీర్ ఖాన్ పెందూర్ ప్రభాకర్ చింతల గిరి కుడెల్లి అశోక్ చంద్రమౌళి నాతరి రాజు విశాల్ జాదవ్ మానాల లక్ష్మీనారాయణ దుర్వ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక తనిఖీ పనితీరుకు అద్దం పట్టిన ప్రజావేదిక

**సిరికొండ ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ 202425 పనులపై శుక్రవారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక మరో కోణంలో అధికార యంత్రాంగం పనితీరుకు అద్దంలా నిలిచింది. గ్రామస్థుల సమక్షంలో ఆడిట్ అధికారులు వివరాలు చదివి వినిపించగా, ప్రజలు ఆత్మవిశ్వాసంతో వినడం గమనార్హంగా కనిపించింది. ప్రజావేదికలను కేవలం నిబంధనల ప్రకారం నిర్వహించే కార్యక్రమాలుగా కాకుండా, గ్రామస్థులు, అధికారుల మధ్య పారదర్శకతకు వేదికలుగా మార్చేందుకు ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు ప్రత్యేకంగా నిలిచాయి. ఇంటింటికీ తిరిగి ఆడిట్ చేసిన తరువాత గ్రామసభల ద్వారా ప్రజల ముందు వివరాలను ఉంచడం, నిజమైన సామాజిక తనిఖీ భావనకు దగ్గరగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కుటుంబరావు మాట్లాడుతూ గ్రామస్థులు ఇచ్చిన నిజమైన ఫీడ్‌బ్యాక్ వల్లే పనుల నాణ్యత మెరుగుపడుతుందన్నారు. పనులపై ఎక్కడా పెద్ద ఎత్తున ఆరోపణలు లేవని, చిన్నపాటి లోపాలు కనిపించాయని వాటిని అధికారులు వెంటనే సరిదిద్దాలన్నారు. ఉపాధి పనుల అమలులో గ్రామస్థుల భాగస్వామ్యం మరింత పెరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ రాయిస్ ఉల్లా, ఎంపీవో సంతోష్, ఉపాధి హామీ ఏపీఓ భీమ్రావు, పీఆర్‌ఏ నర్సింగ్, పంచాయతీ శాఖ సిబ్బంది, టెక్నికల్‌ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.



### పుస్తక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా

# హాజరైన కలెక్టర్

### - పుస్తక పఠనంతోనే జ్ఞాన సముపార్జన- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతర పఠనం ద్వారా అపారమైన జ్ఞానంతో పాటు నైపుణ్యాలు మెరుగుపడతాయని, తద్వారా యువత మెరుగైన ఉద్యోగ అవకాశాలను దక్కించుకోవచ్చని ఆకాంక్షించారు. విద్యార్థులలో చిన్నతనం నుంచే పఠనాసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లాలోని పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించి పలు గ్రామాల నుంచి వినతులు అందుతున్నాయని, ఇది శుభపరిణామమని అన్నారు. ఆధునిక సాంకేతికతను జోడిస్తూ, కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీలను సైతం ప్రవేశపెడుతున్నామని, విద్యార్థులు ఈ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే స్వయంగా పుస్తకాలు రాసి ప్రచురించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.టి తెలుగు ప్రచురణ విభాగం సహాయ సంపాదకులు డా. పత్తిపాక మోహన్, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యుడు సామల రాజవర్ధన్, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు సుమన్పతి రెడ్డి పాల్గొని పఠన విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి రామేశ్వర్, ప్రముఖ కవులు డా. ఉదారి నారాయణ, డా. కందేపి రాణి ప్రసాద్, పోరెడ్డి అశోక్, డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోలా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 27: సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ కోరారు. ఆదిలాబాద్ మున్సిపల్ నూతన చైర్



పర్సన్ బండారు అనూష సతీష్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెండింగ్ లేకుండా చూడాలని, వారి పీఎఫ్, ఈఎస్ఐలను సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సంక్షేమంపై శ్రద్ధ చూపాలని తెలిపారు. దీనిపై చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షుడు ఆర్.సురేందర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్.మంజుల తదితరులు పాల్గొన్నారు.

### లఖంపూర్ పూర్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎంపీ , ఎమ్మెల్యే



**నేరడిగొండ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లఖంపూర్ లో ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. 80 లక్షల నిధులతో ఉపాధ్యాయులు ఉండటానికి గృహాలు అలాగే సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి రూ,21 లక్షల నిధులతో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

### పరీక్షలలో ఒత్తిడికి లోనుకావద్దని

## విద్యార్థులకు సూచనలు

**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

పదో తరగతి వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ కాకిరాల వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి నివారణపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురికాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని వారు సూచించారు. రోజుకు కనీసం ఎనిమిది గంటల నిద్రతో పాటు వ్యాయామం కూడా చేయాలని, సుదీర్ఘ సమయం చదువుకు కేటాయించి శారీరక అలసటకు గురికావద్దని సూచించారు. బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం పటిష్టమైన మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. మనసు, శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు సమయాన్ని సమతుల్యంగా వినియోగించుకోవాలని, ఏకాగ్రత పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సమతుల ఆహారం అందించడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అవసరమైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఆరోగ్య అధికారి జయవంతరావు, ఆరోగ్య సిబ్బంది పద్మ, లలిత, సురేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### జాదవ్ రవి కుమార్‌కు హర్కాపూర్ గ్రామంలో

## శాలువాతో ఘనంగా సన్మానం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని హర్కాపూర్ గ్రామంలో సేవాలాల్ ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ మహారాజ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ మహారాజ్ మాట్లాడుతూ మన గిరిజన లంబాడి సమాజం నుండి ఏ రంగంలోనైనా రాణించి, పదవులు పొందిన వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నటువంటి వారు అవకాశాన్ని



అందిపుచ్చుకొని, పైకి రావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. జాదవ్ రవి కుమార్ తండ్రి జాదవ్ శంకర్ నాయక్ కూడా ఉద్యోగ సంఘాలలో రాణించి, గిరిజన లంబాడి కులంలో కొత్తగూడ గ్రామ నాయక్ గా ఉండి ఎంతో సేవలు చేశారని, ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, వారి సేవలను కొనియాడారు, వారి వారసత్వాన్ని అంది పుచ్చుకుని జాదవ్ రవికుమార్ కూడా ఉపాధ్యాయ సంఘం లో రాణించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు . మనలో ఏమైనా చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కకు పెట్టి , అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు వెళ్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని, ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరి చెప్పు కొచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు బంధువులు పాల్గొన్నారు.

## పొంగల్ గ్రామంలో కోనేరు ప్రారంభం

**మామడ ,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

పొన్కల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిఆలయం. సమీపంలోని కోనేరును శుక్రవారం పున ప్రారంభించారు. 108 కళాశాలకు గోదావరి నీటిని తీసుకువచ్చి కోనేటిలో పోశారు పొన్కల్ గ్రామ ప్రజలు.



## కుమ్మెర గ్రామంలో రజకుల పై

### దాడిని ఖండించిన బీజేపీ కార్పొరేటర్ నాగరాజు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్ :**

కుమ్మెర గ్రామంలో రాజకులపై జరిగిన దాడి ని మంచిర్యాల కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు శుక్రవారం తీవ్రంగా



ఖండించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతు కుమ్మెర గ్రామంలో రజకుల పై దాడి చేయడం అమానుష ఘటన అన్నారు. ఈ దాడిలో చిన్నారి ప్రాణం కోలుపోవడం చాలా బాధాకరం అన్నారు. చిన్నారి మరణానికి సంతాపం ప్రకటించారు. 12వ డివిజన్‌లో గల హనుమాన్ మందిరం లో జరిగే రాములవారి కల్యాణానికి రజకుల చేతనే తలంబ్రాలు తెపించి, గుడిలో జరిగే రాములవారి కళ్యాణం కార్యక్రమంలో రజకులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా చిన్నారి మరణానికి గణ నివాళి అని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమ లో ఆలయ పూజారి శ్రీనివాస్ ,డివిజన్ నాయకులు,రజక కుల సంఘ నాయకులు పాలుగోన్నారు.

### మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు కృషి

## చేయాలని ఎమ్మెల్సీకి వినతి

**కాగజ్నగర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్నగర్ పట్టణంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాఎమ్మెల్సీ దండే విటల్ ఇంటిలో శుక్రవారం మాలిలను ఎస్టీ జాబితాలో చేర్పించాలని పార్లమెంట్లో బిల్ పాస్ చేయడానికి 8 మంది కాంగ్రెస్ ఎంపీలతో పార్లమెంట్లో మాలి కులస్తుల ప్రస్తావన తీయాలని ఎమ్మెల్సీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లేండు గురే శ్యామ్ రావు, కొమరం భీమ్ జిల్లా అధ్యక్షులు సెండే వాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదే వసంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి నికురే గంగారం, రాష్ట్ర ఉపాధ్యక్షులు అదే రాందేవ్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్ వాంకిడి మండల అధ్యక్షులు వడై బాబురావు కాగజ్ నగర్ మండల అధ్యక్షులు విజయ్, శ్రీనివాస్, పాండురంగ్ రవి, సురేష్ మాలి సంఘం ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# సిసిటీవీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

**- మహిళలపై చిన్నారులపై నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.**

**- పోలీసు అక్క, ఖాకి కిడ్స్ ద్వారా విద్యార్థులలో చైతన్యం తీసుకురావాలి.**


**- ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

గ్రామ గ్రామాన సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తూ అందరి సహకారంతోనే ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఆదిలాబాద్ సబ్ డివిజనల్ అధికారులచే నెల వారి నేల సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేసేలా దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళల పట్ల చిన్నారుల పట్ల ఎలాంటి నేరాలు జరగకుండా షీ టీం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు, పట్టిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ అక్క మరియు ఖాకీ కిడ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలను చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని వారి సమస్యలకు త్వరితగతిన సిబ్బందిని కేటాయించి పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. విపిఓ విధానాన్ని అమలు చేయాలని గ్రామస్థాయిని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని, ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, ఆదిలాబాద్ సబ్ డివిజనల్ సిఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఆత్రం బలిరామ్ కి నివాళులు



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఆత్రం బలిరామ్ కి ఆకస్మిక మరణం పట్ల మేము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాము. ఆత్రం భుజంగరావు, రాష్ట్ర కార్యదర్శి. మాట్లాడుతు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టీపీటీఫ్ కార్యకర్తగా ప్రారంభమై, జిల్లా స్థాయి ప్రధాన నాయకుడిగా ఎదిగి, ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి ఆయన. బడుగు, బలహీన, పేద ప్రజల విద్యాభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన గొప్ప గురువు. ఫెడరేషన్ సిద్ధాంతాలను ప్రజల్లో చైతన్యపరిచుతూ, విద్యా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆదర్శ నాయకుడు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో, మారుమూల గ్రామాలకు వెళ్లి విద్యను అందించి ట్రైబల్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఎప్పుడూ చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరించే, కులమత భేదాలు లేని, నిస్వార్థంగా జీవించిన మానవతావాది. వారి మరణం ఫెడరేషన్కే కాదు, సమాజానికి, ముఖ్యంగా గిరిజన విద్యా వ్యవస్థకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. అని చెప్పు కొచ్చారు. బొడ్డు రామేశ్వర్ ,జిల్లా అధ్యక్షులు,మరుసకుల జ్ఞానేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి. వెడ్మా శ్యాం రావు , కుమ్ర యాదవ్ రావు, పంద్రా జ్యోతిరావు, విట్టల్, జాదవ్ జితేందర్, సాగర్, మారుతి, తదితరులు నివాళులర్పించారు.

## ట్రాఫిక్ నియమాలు చిన్న వయసు నుంచి నేర్పించాలి .. ఎస్సై పూజ

**- రిమ్మ స్కూల్లో ట్రాఫిక్ పై అవగాహన**

**సిరికొండ, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**



ప్రమాదాలను తగ్గించేందుకు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలు నేర్పించాలని ఎస్సై పూజ పిలుపునిచ్చారు. రిమ్మ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ రోడ్లపై నిర్లక్ష్యం ప్రాణాపాయాలకు దారితీస్తుందని స్పష్టం చేశారు. ప్రమాదాల వెనుక ఉన్న నిజమైన కారణాలను గ్రాఫ్స్, ఉదాహరణలతో వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. ఇంటి వద్ద పెద్దలకు కూడా ట్రాఫిక్ నియమాలు చెప్పి, కుటుంబ సభ్యుల భద్రతను కాపాడాలని విద్యార్థులను ఆమె కోరారు. "చిన్న జాగ్రత్త పెద్ద ప్రాణ రక్షణ" అనే సందేశాన్ని అందిస్తూ రోడ్డు భద్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సాఫీగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందుర్ జంగుబాయి, గుణవంత్, సిడం శంకర్ పటేల్, మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్, కుమార్ విద్యార్థి సంఘం అధ్యక్షులు పెందోర్ మహేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ ఉప విద్యాశాఖ అధికారిగా గోడం చందన్ బాధ్యతల స్వీకరణ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ఉప విద్యాశాఖ అధికారిగా గోడం చందన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఐటిడిఏ ఉట్నూరు పరిధిలోని గిరిజన ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గిరిజన విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలలో బడి వయసు పిల్లలను బడికి వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.



## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి సన్మానించిన ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన ఉట్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామస్తులు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురుపై కేసు నమోదు, నిందితుల్లో ఒక బాల నేరస్థుడు.

**- ఆదిలాబాద్ రైల్వే స్టేషన్లో, రిమ్స్ నందు, సెల్ఫోన్ దోపిడీ చేస్తున్న గ్యాంగ్- దోపిడి చేసిన 7 సెల్ ఫోన్లు తిరిగి స్వాధీనం - టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన బాధితుడు సగుడారపు కనిష్క్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 15వ తారీఖున ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ నందు రైల్వే స్టేషన్ పని ముగించుకుని తిరిగి వెళుతున్న సమయంలో తనని రైల్వే స్టేషన్ బయటి రోడ్డుపై నలుగురు వ్యక్తులు అడ్డగించి తన వద్ద డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నించగా, డబ్బులు లేవు అనగా తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్ను లాక్కోవడం జరిగిందని ఫిర్యాదు మేరకు, ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా, వెంటనే టూ టౌన్ సీఐ కె నాగరాజు స్పందిచి నిందితులను ఆరుగురిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నిందితులలో ఒకరు బాల నేరస్థుడు ఉండడం గమనార్హం. గతంలో ఈ నిందితులపై పలు స్టేషన్ లలో కేసులో ఉన్నట్లు తెలిపారు. వీరు రైల్వే స్టేషన్ బస్టాండ్ రిమ్స్ పరిసర ప్రాంతాలలో మొబైల్ ఫోన్లను లాక్కొని దోపిడీకి పాల్పడుతూ ఉంటారని వీరి పట్ల అప్రమతితో వ్యవహరించాలని తెలిపారు. వీరి వద్దనుండి ఇదివరకే గతంలో దోపిడీకి యత్నించిన ఏడు మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వీరందరిపై ఆదిలాబాద్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరిగిందని, పదేపదే నేరాలు చేసే నిందితుల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఇలాంటి వారి వద్ద మొబైల్ ఫోన్లను ఎవరు కొనవద్దని, కొన్ని ఎడల వారిపై కూడా కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఎటువంటి పత్రాలు లేకుండా యజమానుల అనుమతులు లేకుండా మొబైల్ ఫోన్లను కొనవద్దని మొబైల్ షాప్ దుకాణాల యజమానులకు తెలియజేశారు.



## ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించిన ఎస్పీ

**కాగజ్నగర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగం గా కాగజ్నగర్లో లారీ, ట్రక్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం. కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి, డ్రైవర్లకు రోడ్డు



భద్రతా నియమాలు పాటించాలని సూచించిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్. మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, కాగజ్నగర్ పట్టణంలోని ఎస్పిఎమ్ హెచ్ఆర్డీ భవనంలో శుక్రవారం కాగజ్నగర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో, కాగజనగర్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతోలారీ, ట్రక్ డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన చూపు లోపాలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతగానో అవసరమని తెలిపారు. ముఖ్యంగా లారీ, ట్రక్ డ్రైవర్లు ప్రయాణాలు చేసే సమయంలో స్పష్టమైన చూపు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అలాగే, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెవీ లోడ్ డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవింగ్ బాధ్యతను గుర్తించి, తమతో పాటు రోడ్డు మీద ఉన్న ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి వాహనదారుడిపై ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లు, క్లీనర్లు కంటి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారు వైద్యుల సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డా. వెంకటేశ్వర్,సబ్ ఇన్స్పెక్టర్స్ సుధాకర్, రాజు, ఎ.వి.ఎం.ఐ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యాలయంలో శంకుస్థాపన, భూమిపూజ

## పూర్వీకులు, దాతల ప్రోత్సాహంతో పాఠశాల పునరుద్ధరణ
## ముఖ్యఅతిథిగా తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ





**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కల్యాణిఖని పాఠశాల పునర్నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల పరిషత్, ప్రబంధకారిణి, ఆచార్య బృందం సంకల్పంతో 2 ఎకరాలు 26 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ విద్యాలయాన్ని ఆధునిక హంగులతో రాబోయే 50 ఏళ్లపాటు నిలబడే విధంగా తీర్చిదిద్దేందుకు పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. సరస్వతీ విద్యాపీఠం నుంచి పతకమూరి శ్రీనివాసరావు, రావుల సూర్యనారాయణ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేద మంత్రాల నడుమ భూమిపూజను నిర్వహించగా సిరిపురం శ్రీధర్ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.
భూమిపూజ అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ పాఠశాల దశాబ్దాలుగా విద్యారంగంలో సానుకూల స్థానాన్ని సంపాదించిందని, మారుతున్న కాలానుగుణంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పోటీని ఎదుర్కొనే విధంగా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్వ వైభవాన్ని తిరిగి తెచ్చే ఉద్దేశ్యంతో జరుగుతున్న ఈ పునర్నిర్మాణానికి పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సంస్కృతి, విలువల పరిరక్షణకు నిలువుటద్దంగా నిలిచే శిశు మందిరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు ఆకాంక్షించారు. రాబోయే తరాలకు సమగ్ర విద్య అందించాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రాంతీయ ప్రముఖులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘట మంత్రి పతకమూరి శ్రీనివాస్, ప్రాంత శిక్షణ ప్రముఖ రావుల సూర్యనారాయణ, పూర్వ విద్యార్థి పరిషత్ సహ సంయోజకులు సి. రాజారెడ్డి, సామాజికవేత్త డా. ఉదారి చంద్రమోహన్ గౌడ్, బిజెపి నాయకులు అందుగుల శ్రీనివాస్, వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్, డా. విష్ణువర్ధన్ రావు, దేహేగాం గోవిందరావు, పొడిపాక విద్యాసాగర్, సూరం లక్ష్మీనారాయణ, దొంతుల సారయ్య, ప్రబంధకారిణి సభ్యులు, ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు, పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించాలి

## - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

బ్యాంకుల సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించాలని జిల్లా స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, 2025- 2026 సంవత్సరపు త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అన్ని బ్యాంకుల ద్వారా 8409.62 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. 64.56 లక్ష్యాన్ని సాధించినట్లు వివరించారు. బ్యాంకులు ప్రజల ఉన్నతికి మరింత తోడ్పాటును అందించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాలు, సబ్సిడీ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంకులు అందించే పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బీఐ ఎజిఎం రాములు, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం రాధా కిషన్ ప్రిన్సిపాల్ ఆఫ్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్ రిటైర్డ్, ప్రిన్సిపల్ ఆఫ్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నేషనల్ సైన్స్ డే 2026 యొక్క తీమ్ ఉమెన్ ఇన్ సైన్స్ క్యాటలైసింగ్ వికసిద్భారత్ యొక్క ఉద్దేశము దాని యొక్క ప్రాధాన్యతను విద్య విజ్ఞాన రంగంలో మహిళా శాస్త్రజ్ఞులు చేసిన కృషిని విజ్ఞాన రంగంలో వారి యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం డాక్టర్ ఎం రాధా కిషన్ మాట్లాడుతూ విజ్ఞాన రంగంలో భారతదేశం సాధించిన విజయాలను భవిష్యత్తు ప్రణాళికను భారత ప్రభుత్వం మహిళలను విజ్ఞాన రంగంలో ప్రోత్సహించడానికి అమలు చేస్తున్న విధివిధానాల గురించి వివరిస్తూ మహిళలు విజ్ఞాన రంగంలో పరిశ్రమ పరిశోధనాత్మక దృక్పతాన్ని



అలవర్చుకోవాలని ఆ దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ విద్యార్థినీ విద్యార్థులను విజ్ఞాన రంగంలో నూతన ఆవిష్కరణలు పరిశోధనలు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస వ్యాస రంగోలి క్విజ్ సైన్స్ ఎగ్జిబిషన్స్ మొదలగు ఈవెంట్స్ యందు పోటీల నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహణ అధికారిగా కే ప్రేమలత లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ, వాక్యతగా డాక్టర్ పి చంద్రశేఖర్, టెక్నికల్ సపోర్టుగా ఏం మహేష్ డాక్టర్ సతీష్ స్వప్న లెక్చరర్ మ్యాథమెటిక్స్, బి సంధ్యారాణి లెక్చరర్ ఇన్ బాటని, రాజేశం లెక్చరర్ ఫిజిక్స్,కే నివేదిక ఎక్స్లెంట్ కెమిస్ట్రీ,అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

## - జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం ఉట్నూరు పరిధిలోని కుమ్మరి గుంట, కామయి పేట్ పసుపుల గ్రామాలలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ తో కలిసి పర్యటించి గిరిజనుల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ గిరిజనులకు త్రాగునీరు, విద్యుత్, వర్షాకాలంలో ఎదురయ్యే రవాణా సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా అర్హులైన గిరిజనులకు పథకం ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో



వర్షాకాలం ఎదురయ్యే ఇబ్బందులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అటవీశాఖ అధికారుల అడ్డగింపు అంశాలను ఆయా గ్రామాల ప్రజలు జాతీయ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకోవచ్చారు.ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఒక వారంలో పి వి టి జి గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం పై అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల ఆరోగ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామని, రహదారి సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి రోడ్డు సదుపాయం కల్పిస్తామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు, పంచాయితీ కార్యాలయ భవనాలు, పాఠశాలలు నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పి వి టి జి కొలాం గిరిజనులలో కళా నైపుణ్యం కలిగిన వారిని గుర్తించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జాతీయ కమిషన్ సభ్యులు అరకపూర్, అందుగుడా గిరిజన గ్రామాన్ని పర్యటించి కేస్లాపూర్ నాగోబా దేవతను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్, డి టి డి ఓ అంబాజీ, షెడ్యూల్డ్ తెగల కమిషన్ కార్యదర్శి కళ్యాణ్ రెడ్డి, సంచాలకులు అశోక్ కుమార్, సర్పంచ్ పాల్గొన్నారు.

# మంచిర్యాల ఎమ్మెల్యేను కలిసిన కాగజ్నగర్ కౌన్సిలర్లు

**కాగజ్నగర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మరియు ఈనెల 11వ తేదీన జరిగిన



మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కాగజ్ నగర్ మున్సిపల్ ఛైర్పర్సన్ షాహిన్ సుల్తానా, మాజీ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు కచకాయల జ్యోతి,ఎమ్మాజీ శారద సంతోష్,వసింమునిస షబీర్, దుర్గం సూరజ్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నూతన మున్సిపల్ ఛైర్పర్సన్‌కి మరియు కౌన్సిలర్లకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# నిత్యాన్నదాన సత్రానికి

## పుస్పూర్ మున్నూరు కాపుల విరాళం

**లోకేశ్వరం మండలం సూర్య మేజర్ న్యూస్**

చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి నిలయమైన బాసరలో ముథోల్ నియోజకవర్గం మున్నూరు కాపుల ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించనున్నారు. అందుకు గాను లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం తరపున శుక్రవారం రూ...20, 111/ లను నియోజకవర్గ అధ్యక్షుడు రోల రమేష్ కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కుల సంఘాలు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించడం మున్నూరు కాపుల ఐక్యతకు నిదర్శనమని, వారికి ఎల్లవేళలా అమ్మవారి కృప కటాక్షాలు ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇందులో మండల అధ్యక్షులు మంద లింగన్న, తూర్పు పవన్ కుమార్,కన్న మహిపాల్, యువకులు,మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాజేశ్వర్ సేవలు అభినందనీయం- శ్యామల ముత్త గౌడ్

**లోకేశ్వరం మండల్ సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్ పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయమని సర్పంచ్ శ్యామల ముత్తా గౌడ్ అన్నారు. లోకేశ్వరం మండలం రాజురా గ్రామం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రేగుంట రాజేశ్వర్ శుక్రవారం పదవీ విరమణ పొందారు.ఆయనను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరువు మాట్లాడుతూ విద్యార్థులకు కౌమార విద్య జీవన నైపుణ్యాలు అనే అంశంపై ఆయన ప్రత్యేక శ్రద్ధతో వారికి అవగాహన కల్పించి



విద్యార్థులకు మానవతా విలువలు,విద్య ఆవశ్యకత,సమాజ పోకడలపై విద్యాబుద్ధులు నేర్పించడమే కాకుండా....ఉపాధ్యాయుల కనీస శిక్షణ అభ్యాసన సామర్థ్యాల స్థాయి పైన తనదైన రీతిలో శిక్షణనిచ్చి మెప్పు పొందారని తదితర విషయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేష్ నాయకులు రమేష్,సాయిప్రసాద్,అనిల్,ప్రవీణ్,అధ్యాపక బృందం,గ్రామస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- విద్యార్థులతో ముఖాముఖి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. శుక్రవారం లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ జిల్లా





పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గణితం, ఇంగ్లీషు తదితర ముఖ్య విషయాలకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి, వారి సమాధానాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శ్రేణి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఆల్ఫోర్స్ పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ

**పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల కోసం విధయ అనే పేరుతో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశం.**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల కోసం విధయ అనే పేరుతో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంను విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి పూజ కార్యక్రమం






నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల తర్వాత ఉన్నత విద్య కోసం కొత్తగా ప్రయాణించే సమయం ఇది. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకొని విజయం సాధించే దిశగా అడుగులు ముందుకు వెయ్యాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తల్లి తండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మాట్లాడారు. పరీక్షల సమయంలో కంగారు పడకుండా ధైర్యంగా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోస్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ వెంకటరెడ్డి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం, 9వ తరగతి,పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి నేతల ధర్నా

**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**



పట్టణ అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు రోజువారీ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రత్యక్ష మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడం వలన ప్రజల సమస్యలను పట్టించుకునే ప్రజాప్రతినిధులు లేరని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల రమేష్, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ లు మండిపడ్డారు. అనంతరం వారు మండల మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రధాన రహదారులకు మాత్రమే పరిమితమైపోయి కాలనీలు, పల్లెల్లో చెత్తతో దుర్వాసన వ్యాపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పట్టణ పోస్ట్ ఆఫీస్ నుంచి సింగరేణి ఎంవీటీసీ కార్యాలయం వరకు రోడ్డు వెడల్పు చేయకపోవడం, సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు రోజూ ఇబ్బందులు పడుతున్నారని, కనీసం గంటసేపు నీటి సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలోని అసంపూర్తిగా ఉన్న కమర్షియల్ కాంప్లెక్సను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పోలీస్ స్టేషన్ పక్కన అలాగే ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఉన్న అక్రమ కట్టడాలను ప్రజా అవసరాల కోసం సద్వినియోగం చేయాలని వారు కోరారు. పట్టణంలో 50 వేల జనాభా ఉన్నప్పటికీ స్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమని, వెంటనే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్న స్థితిలో ఉండడం, నీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాల చెట్టు ఏరియాలోని లెదర్ పార్క్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించి, గతంలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. మార్కెట్ ప్రాంతం, పాత బస్టాండ్ పరిసరాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, టాక్స్ కట్టని ఫ్లెక్సీలు, కాలం చెల్లిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివి దీక్షితులు, రొడ్డ మోహన్, రంగు శ్రీనివాస్, కర్రావుల వినయ్, దుర్గరాజ్, చారి, కొంతం రాజు, శనిగారపు శ్రీనివాస్, గాదె రాములు, కళ్యాణం శ్రీనివాస్, అభిలాష్, శేఖర్, శ్యామ్, శనిగారపు సంధ్య, గణపతి, చిట్టంపల్లి శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలి

**- ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచించారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ,ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ తరగతులు

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజనగర్ లోని మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలో ఐదు రోజులుగా పెంచికల్ పేట్ మండలం నూతన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసిందనీ ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు . గ్రామ సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించారు. గ్రామాభివృద్ధి, ప్రణాళికల సిద్ధం, గ్రామ సభల సమర్థవంతమైన నిర్వహణ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత, గ్రామ ఖాతాల నిర్వహణ, సామాజిక ఆడిట్ విధానం,శుచిత్వ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారి, విద్యుత్ సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా సర్పంచులు తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనుభవజ్ఞులైన శిక్షణ సిబ్బంది గ్రామ స్థాయిలో సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, యువత పాత్ర, మహిళల భాగస్వామ్యం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. ముగింపు కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధ్ కోసం సర్పంచులు ధృఢ సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం సర్పంచులు అందరు కలిసి ఎంపీడీఓ ఆల్బర్ట్ ను సన్మానించడం జరిగింది.



## జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 10న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ మడవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్, నార్నూర్ పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలోని ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లలో జాబ్ మేళా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కృషితో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో 2000 ఉద్యోగాలు కల్పించుటకు జాబ్ మేళా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జాబ్ మేళా గోడ పత్రికలపై స్కాన్ చేసి నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై గుంపుల విజయ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తారి విందు లో టీ పి సి సి ఎస్టీ సెల్ కన్వీనర్ జాదవ్ సునీల్



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ముస్లిం ల పవిత్ర మైన రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసాలు భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకుంటారు శుక్రవారం ఉట్నూర్ మండలం ఎక్స్ రోడ్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రజలందరూ ఒకరికి ఒకరు సహాయపడుతూ సుఖశాంతులతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి.సి.సి సింగరేణి పాఠశాల 48వ వార్షికోత్సవం

**నస్పూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:** సి.సి.సి నస్పూర్ లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం 48వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకాలను, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, 48 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితికి చేరుకున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఇష్టపడిచదివి మంచిమార్కులతో మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అలాగే సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ ఎం రాజేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలి

**- ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్.**



కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచించారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు
# వేతనాల చెక్కులు అందజేసిన సర్పంచ్

**పెంచికల్ పేట్,ఫిబ్రవరి27, సూర్య మేజర్ న్యూస్ :**



పెంచికలపేట మండలం దరోగపల్లి గ్రామపంచాయతీలో కారోబార్, కామేటిగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి దరోగపల్లి సర్పంచ్ బొట్టుపల్లి క్రిష్ణవేణి హరీష్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు వేతన చెక్కులను అందజేయడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనం ఇచ్చే చెక్కు పైన పెట్టడం చాలా సంతోషకరంగా ఉందని, వారి కష్టానికి తగిన గౌరవం, ఆర్థిక సహాయం అందించడం మా బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా పట్టణాభివృద్ధి

**- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత - కోతుల సమస్య పరిష్కారానికి వారంలో చర్యలు- ప్రత్యేక పాలనలో చేసిన టెండర్లు... పట్టణంలో తైబజార్ వసూలు రద్దు - శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి - పార్కుల ఏర్పాటు, ప్రదేశాల అభివృద్ధి - మీట్ ది ప్రెస్‌లో నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి.**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

చారిత్రక నేపథ్యం కలిగిన నిర్మల్ పట్టణాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు పట్టణవాసుల సహకారం ఉండాలని నూతన మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీట్ ది ప్రెస్ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని సమస్యలపై తీసుకునే చర్యలు, అభివృద్ధి, ఆదాయ మార్గాలు తదితర అంశాలపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు.

ప్రత్యేక టెండర్లు, తైబజార్ రద్దు......

ప్రత్యేక అధికారుల పాలనలో చేసిన టెండర్లు, ప్రతిపాదనలతో పాటు పట్టణంలో వీధి వ్యాపారుల వద్ద నుంచి చేపట్టిన తైబజార్ వసూళ్లను కూడా పాలకవర్గం రద్దు చేసినట్లు ప్రకటించారు. ప్రజలు, చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలిగించేలా చేపట్టిన వసూళ్లను తమ పాలకవర్గం రద్దు చేసినట్లు వివరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో రోడ్లు, ఫుట్ పాత్, చౌరస్తాలలో ఇష్టారీతిన ఏర్పాటుచేసిన వీధి వ్యాపారాలు, తోపుడుబండ్ల పైన సరైన పరిష్కార చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారికోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను ఏర్పాటు చేస్తామని వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించిన రూ 15 కోట్ల నిధులకు సంబంధించి ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా స్థానిక సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా టెండర్లను, ప్రతిపాదనలను చేసారని, వాటన్నిటిని రద్దు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగు ప్రతిపాదనలతో నూతన టెండర్లను వేస్తామని పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అదనపు కలెక్టర్

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.



వెంకటేశ్వర్లు, శుక్రవారం సాయంత్రం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను తన ఛాంబర్ లో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసారు.

## సురక్షితమైన ప్రయాణం కోసం... కంటి పరీక్షలు
## -జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

**ముధోల్,27ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో ఆరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి




ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీస్ శాఖ డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. చూపు లోపం, కంటి సమస్యల వల్ల యాక్సిడెంట్లు జరిగినట్లు గుర్తించామన్నారు.వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు దూరం నుండి వచ్చే వాహనాలు సరిగా కనబడకపోవడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేశారు. ఈ కంటి పరీక్షల కు ముధోల్,బాసర,తానూర్, లోకేశ్వరం, బైంసా, మండలాల నుండి వచ్చిన డ్రైవర్లకు కంటి వైద్య నిపుణులచే పరీక్షలను నిర్వహించి కళ్ల అద్దాలను ఉచితంగా అందజేశారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ వచ్చిన ఎస్పీని బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా,ముధోల్ సీఐ రవీందర్ నాయక్,ఎస్సైలు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్,ముధోల్,తానూర్, లోకేశ్వరం ఎస్సైలు బిట్ల పెర్సీస్, జుబేర్, అశోక్, ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి వైద్యులు శ్రీ శ్వేత, అనిరుధ్, కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ దయాల్ సందీప్ రావు, సెంటర్ అడ్మిన్ శ్రీ కాంత్, ఆస్పత్రి సిబ్బంది ఓం ప్రకాష్, సాయన్న,విశ్వనాథ్, రాజకుమార్, గణేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి, జిల్లా పేరును నిలబెట్టారు
## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి, జిల్లా పేరును నిలబెట్టారని, కలెక్టర్ అభిలాష అభినవ్ సంతోషం వ్యక్తం



చేసారు.కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని అన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు వచ్చాయని తెలిపారు. ఈ ఫలితాలు జిల్లా క్రీడాకారుల అద్భుత ప్రతిభకు కొలమానమని పేర్కొన్నారు. ఇందుకు గానూ, యువజన క్రీడల శాఖ అధికారులకు, కోచ్ లకు, ఉపాధ్యాయులకు, క్రీడల్లో ప్రోత్సహించినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంతో స్ట్రక్చర్ మీటింగ్

**మందమర్రి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో 15వ స్ట్రక్చర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యలు, ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి పలు అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో జి.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. గత సమావేశంలో ప్రస్తావించిన సమస్యల పరిష్కార పురోగతిని కూడా నాయకులతో సమీక్షించారు. కార్మిక సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు జి.ఎం వెల్లడించారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో గతంలో చూపిన సహకారం మాదిరిగానే ఇకముందు కూడా యాజమాన్యానికి కార్మిక సంఘాలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఈ ? ఎం బాలాజీ భగవతి, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీజీఎం సురేష్, డీజీఎం వర్క్ షాప్ ఈ ? ఎం దూప్ సింగ్, సివిల్ ఎస్.ఇ. శ్రీధర్, ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డివైపీఎం సందీప్, ఏఐటీయూసీ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

